7TV ఫోకస్ న్యూస్

విలేకరులు కావలెను

7TV ఫోకస్ న్యూస్

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న 7tv ఫోకస్ న్యూస్ పత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 94906 17567

ఎడిటర్ : మరే చిన్న బాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 15 ఆదివారం , ఆగస్టు 02, 2026 , పేజీలు - 5 వెల : 2 /-

భోగాపురం ఎయిర్ పోర్టు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి

కొత్త రన్‌వే

స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారానికి కీలకమైన రోజు

నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయి

చంద్రబాబు విజన్‌తో ఎపి అభివృద్ధిలో పరుగెడుతోంది

12 ఏళ్లలో దేశంలో కొత్తగా 166 విమానాశ్రయాలు నిర్మించాం

విమానం ఎక్కాలన్న పేదల కల సాకారం చేస్తున్నాం

భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రారంభించిన మోడీ

పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోడీ శ్రీకారం





విజయనగరం,ఆగస్టు 1 : స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారానికి నేడు కీలకమైన రోజు అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రూ.18 వేల కోట్లతో శనివారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయని ఆయన చెప్పుకొచ్చారు. భోగాపురం అంతర్జాతీయ విమానా శ్రయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ.. 'ఈ నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయ న్నారు. కొత్త ప్రాజెక్టులు ఎయిర్, రోడ్ కనెక్టివిటీని పెంపొందిస్తాయి. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు చేస్తున్నా.

మిగతా2లో...

నల్ల చెరువు పునరుజ్జీవంలో హైడ్రా అహర్నిశలు కృషి

అత్యుత్తమ పనితీరును ప్రదర్శిస్తోన్న రాష్ట్రం..సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్



హైదరాబాద్,ఆగస్టు 1 : ఉప్పల్ నల్ల చెరువు పునరుజ్జీవానికి హైడ్రా అహర్నిశలు శ్రమించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా హైడ్రా అధికారులకు, సిబ్బందికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈమేరకు శనివారం ట్వీట్ చేశారు. చెరువుల పునరుజ్జీవంతో రూపురేఖలు మారుతున్న హైదరాబాద్‌ను చూడటం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. క్యూర్ పరిధిని క్యూర్ చేసుకుంటూ... మన చెరువులకు జీవం పోస్తూ... జీవంతో నిండిన భవిష్యత్తును భావి తరాలకు హైడ్రా అంకితం చేస్తోందని తెలిపారు. చెరువులను పరిరక్షించడం అంటే కేవలం నీటి వనరులను కాపాడటం మాత్రమే కాదనీ, భావి తరాల భవిష్యత్తును భద్రపరచడం కూడా అని పేర్కొన్నారు. ప్రతి చెరువును కాపాడుతూ... ప్రజల ఆస్తిని సంరక్షిస్తూ ముందుకు సాగుతామని ఆయన భరోసా ఇచ్చారు. కొత్త శిఖరాలను అధిరోహిస్తున్న తెలంగాణరాష్ట్రంలో తమ పార్టీ

మిగతా2లో...

గోదావరి జలాలపై తెలంగాణకు నష్టం

- నీళ్లు మళ్లించే ఎపి కుట్రలు వేగమయ్యాయి
- టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆరోపణ



సోషల్ మీడియాతో పాత్ర మరువలేనిది

వాట్సాప్ అంకుల్స్ వర్సెస్ ఇన్‌స్టాగ్రామ్ పిల్లలకు మధ్య పోరాటం..

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



హైదరాబాద్,ఆగస్టు 1 : యువతరం కొత్త తరహాలో దిల్లీలో కదం తొక్కిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ప్రధాని మోదీ ఎవరితో పెట్టుకోవద్దో వారితోనే పెట్టుకున్నారని చెప్పారు. వాట్సాప్ అంకుల్స్.. ఇన్‌స్టా పిల్లల్లో ఎవరు గెలిచారో చూశాం. అర్ధరాత్రి ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్టు చేశారు. సోషల్ మీడియా లేకపోతే జవాబుదారీతనం వచ్చేది కాదు. వచ్చే ఎన్నికల్లో 50 శాతంపైగా జెన్‌జీలు ఓట్లు వేయబోతున్నారు. 18 నుంచి 24 ఏళ్ల మధ్య పిల్లలు పేపర్లు, టీవీలు

మిగతా2లో...



ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ

కేంద్రం నిధులు ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్,ఆగస్టు 1 : ధరణి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ధరణి నుంచి భూభారతి వరకు లావాదేవీలపై విచారణ జరుపుతున్నట్లు

మిగతా2లో...

ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ తెలంగాణ

రాష్ట్రానికే గర్వకారణం

- గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉత్తమ్ పర్యటన

- పూడికతీత పనులను అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడి



హైదరాబాద్,ఆగస్టు 1 : తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ (ఎస్సారెస్పీ) ప్రాజెక్టును సందర్శించి, గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ప్రాజెక్టుల పరిస్థితులను సమీక్షించారు. ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని, సుమారు 56 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులకు జీవనాడిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.ఎస్సారెస్పీ ప్రాజెక్ట్‌లో పూడిక వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతుండడాన్ని గుర్తించి, ప్రాజెక్ట్ పూడికతీతకు సంబంధించి ప్రత్యేక

మిగతా2లో...

భద్రాచలం వల్ల నిలకడగా గోదావరి

56 అడుగులకు చేరిన నీటిమట్టం

భద్రాచలం చుట్టుపక్కల చేరిన వరదనీరు

అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి తుమ్మల



ఒక్కరోజులో రెండు లక్షలు దాటిన మీసేవ లావాదేవీలు

● తొలిసారి రికార్డు స్థాయిలో మీసేవ కార్యకలాపాలు ● దేశంలోనే నెంబర్ వన్‌గా మీసేవ ఆన్‌లైన్ ప్లాట్ ఫార్మ్ ● మంత్రి దుద్ధిళ్ల శ్రీధర్ బాబు



హైదరాబాద్,ఆగస్టు 1 : ప్రభుత్వ సేవలు, లావాదేవీలను ఆలనైన్‌లో ఒకే వేదిక మీద అందిస్తోన్న మీసేవ మరొక రికార్డును నమోదు చేసింది. శుక్రవారం ఒక్క రోజే 2,20,172 లావాదేవీలు నమోదు అయ్యాయి. ఇలా ఒకే రోజు రికార్డు స్థాయిలో మీసేవ కార్యకలాపాలు జరిగాయని ఐటిశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు వెల్లడించారు. మీసేవ డిజిటల్ ఎ÷-లాట్ ఫామ్ ను మరింతగా అభివృద్ధి చేయటం, సేవలను విస్తృత పరచటం, ఆమేరకు ప్రజల వాడకాన్ని ప్రోత్సహించటంలో ప్రజాప్రభుత్వం చొరవచూపిస్తోంది. దీంతో కొత్త రికార్డులు నమోదవుతున్నాయి. రాష్ట్ర పౌరులకు వేగంగా, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలను అందించేందుకు

మిగతా2లో...



రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చ

విద్వేషపూరిత ప్రసంగాలపై అసెంబ్లీలో బిల్లు: పొన్నం

హైదరాబాద్,ఆగస్టు 1 : తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్లో సెలక్ట్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. సెలక్ట్ కమిటీ చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చించింది.

మిగతా2లో...

భోగాపురం ఎయిర్ పోర్టు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వే

(మొదటి పేజీ తరువాయి)

13 వేల మంది గిరిజన మహిళల నృత్యం అద్భుతంగా ఉంది. అభివృద్ధితోపాటు థింసా నృత్యంలోనూ సరికొత్త చరిత్ర సృష్టించారు. ఇది చంద్రబాబు విజన్‌కు మరో సాక్ష్యం' అని పేర్కొన్నారు. విమానాశ్రయాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేశారు. గిరిజన సంప్రదాయ నృత్యం థింసాను చూసి మధురానుభూతికి లోనయ్యా. అభివృద్ధిలో రికార్డులతో పాటు థింసా నృత్యం కూడా రికార్డు సృష్టించింది. ఒకేసారి 13వేల మంది గిరిజన మహిళల నృత్యం నిజంగా అద్భుతం. చంద్రబాబు విజన్‌కు హృదయపూర్వక అభినందనలు. భోగాపురం ఎయిర్ పోర్టు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వేగా పనిచేస్తుంది. ఈ ఎయిర్‌పోర్టు.. ఆంధ్రా యువత ఉజ్వల భవిష్యత్తుకు కొత్త లాంచ్‌పాడ్‌లా పనిచేస్తుంది. గతంలో ఎక్కడ విమానాశ్రయం నిర్మించినా ఒక్క కుటుంబం పేర్లే ఉండేవి. అయోధ్యలో ఎయిర్‌పోర్టుకు వాల్మీకి పేరు, పంజాబ్‌లో సంత్ రవిదాస్ పేరు పెట్టాం. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాం. 2014కు ముందు మన దేశంలో 74 విమానాశ్రయాలే ఉండేవి. మేం వచ్చాక 12 ఏళ్లలో 166 విమానాశ్రయాలు వచ్చాయి. సామాన్యులకు కూడా విమాన ప్రయాణాన్ని చేరువ చేశాం. విమానం ఎక్కాలన్న పేద, మధ్యతరగతి కలలు సాకారం చేశాం. తమ ప్రాంతం నుంచే విమానం ఎక్కేలా కొత్త అనుభూతి తీసుకొస్తు?న్నాం. ఉడాన్ ద్వారా దేశ విమానయానరంగంలో పెనుమార్పులు వచ్చాయి.దేశంలో బ్లూ ఎకానమీ అభివృద్ధి చేస్తున్నాం. విశాఖపట్నం నుంచి కృష్ణపట్నం వరకు పాత పోర్టులు అభివృద్ధి చేస్తున్నాం. మూలపేట,



రామాయపట్నంలో కొత్త పోర్టులు నిర్మిస్తున్నాం. పోర్టుల అభివృద్ధితో పాటు హైవే ఎక్స్‌ప్రెస్‌లు సరికొత్త వేగాన్ని అందిస్తున్నాయి. ఏపీలో రూ.లక్ష కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. ఈ రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ భవిష్యత్తు వైపు చూస్తారు. సాఫ్ట్‌వేర్, ఐటీ సెక్టార్‌లో తెలుగువాళ్లకు మంచి పేరుంది. దేశ, విదేశాల్లో తెలుగువాళ్లు తమ సత్తా చాటుతున్నారు. ప్రతిభావం తులైన యువత సామర్థ్యం దేశానికి ఉపయోగపడాలి. చంద్రబాబు సారథ్యంలో మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఏపీ మారుతోంది. ప్రపంచంలో అనేక ప్రముఖ కంపెనీల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. ఏపీలో గ్రోత్ ఎకో సిస్టం నిర్మిస్తున్నాం. సెమికండక్టర్, డేటా సెంటర్ రంగాల్లో వేగంగా పనులు జరుగుతున్నాయి. కేంద్రం.. నక్కపల్లిలో భారీ ఫార్మా కంపెనీ నిర్మిస్తోంది. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే డబుల్ స్పీడ్‌తో ఏపీ అభివృద్ధి' అని మోదీ తెలిపారు. అనంతరం పలు ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. రూ.17,912 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.4,727 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మించారు. విశాఖపట్నం తర్లువాడలో సెమికండక్టర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. సెమికండక్టర్ ప్యాకేజింగ్, టెస్టింగ్ యూనిట్ తొలిదశకు శ్రీకారం చుట్టారు. రూ.468 కోట్ల వ్యయంతో సెమికండక్టర్ ప్రాజెక్టును ప్రారంభిం చారు. కర్నూలు జిల్లాలో 4 రెన్యువబుల్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. రూ.5,550 కోట్ల వ్యయంతో పవర్‌గ్రిడ్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. కర్నూలు విండ్, సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ ప్రారంభించారు. రూ.3,547 కోట్ల వ్యయంతో కర్నూలు ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టు, అనంతపురం, కర్నూలులో రూ.823 కోట్ల వ్యయంతో.. చేపట్టిన సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ పథకం ప్రారంభిం చారు. రూ.27 కోట్లతో పెంచల కోన- ఎర్రపాడు హైలె వల్ బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. రూ.763 కోట్లతో ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్యాకేజీ-4, రూ.933 కోట్లతో ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్యాకేజీ-5 ప్రారంభించారు. రూ.160 కోట్లతో తాడిపత్రి 4 లేన్ బైపాస్ నిర్మాణానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

నల్ల చెరువు పునరుజ్జీవంలో హైడ్రా అహర్నిశలు కృషి

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ కొత్త శిఖరాలను అధిరోహిస్తూ సరికొత్త విజయాలను సాధిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అత్యుత్తమ పని తీరును ప్రదర్శిస్తోందని ట్వీట్ ద్వారా తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో తలసరి ఆదాయం రూ. 4,18,931గా నమోదయ్యిందనీ, ఇది గతేడాది రూ. 3,80,031గా ఉందని గుర్తు చేశారు. ఒకే సంవత్సరంలో తాము 10.23 శాతం వృద్ధిని సాధించామనీ, ఇది రూ. 38,900 పెరుగుదల అని తెలిపారు. కఠోర శ్రమ, ఆర్థిక వృద్ధిపై దృష్టి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, అన్ని రంగాలలో సమతుల్య అభివృద్ధి, తాత్కాలిక విధానాల నుంచి విధాన ఆధారిత పాలనకు మారడం, శ్రద్ధతో కూడిన పని, నిరంతర సమీక్షలు, వివరాలపై శ్రద్ధ, భాగస్వాములతో నిరంతరం సంప్రదింపులు చేయడం ద్వారా ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం... గత దశాబ్దకాలపు వైఫల్య పాలనను, నిరాశావాద వాతావరణాన్ని తిప్పికొట్టి, ప్రతి పౌరునిలో ఆశావాదాన్ని, నమ్మకాన్ని నింపిందని వివరించారు. తమ విజయానికి మహిళలు, రైతులు, యువత అతిపెద్ద లబ్ధిదారులని తెలిపారు. రాబోయే కాలంలో రాష్ట్రం మరింత గొప్ప విజయాలను సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

గోదావరి జలాలపై తెలంగాణకు నష్టం

హైదరాబాద్,ఆగస్టు 1 : గోదావరి జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ హక్కులను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తోందని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్ర విభజన తర్వాత గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన వాటాను అడ్డుకునేలా ఎత్తుగడలు వేస్తోందని విమర్శించారు. తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో గోదావరి జలాలను మళ్లించే కుట్రలు వేగవంతమయ్యాయని ఆరోపించారు. బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులను ప్రశ్నిస్తూ ఫిర్యాదులు చేయడం ద్వారా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) కూడా ఆంధ్రప్రదేశ్ వైఖరికి అనుగుణంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గోదావరి నదిలో తెలంగాణకు 964 టీఎంసీల జలాలపై హక్కు ఉందని, ట్రిబ్యునల్ రక్షణ కలిగిన కేటాయింపులు చెల్లవని పేర్కొంటూ తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ కోరడం తెలంగాణ హక్కులను కాలరాయడమేనని కవిత అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి గోదావరి జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వకుండా, తెలంగాణ ప్రజల హక్కులను పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. పేదల భూములను కాజేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదన్నారు. మరోవైపు భూముల ధరల సవరణతో రిజిస్ట్రేషన్ల ఆదాయం 20శాతం వరకు పెరిగిందని పొంగులేటి తెలిపారు. సచివాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన ప్రతి భూ లావాదేవీని ఫొస్ట్‌ట్రాక్ విధానంలో విచారిస్తున్నామని, అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని హెచ్చరించారు. ధరణి పోర్టల్‌ను అడ్డుగా చేసుకుని భారీ స్థాయిలో భూ అక్రమాలు, అక్రమ మ్యుటేషన్లు, ప్రభుత్వ భూముల బదిలీలు జరిగాయని అన్నారు. ప్రస్తుతం ప్రతి వ్యవహారాన్ని ఆధారాలతో సహా పరిశీలిస్తున్నామని, నిజాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. అంతేగాక ఎవరి హయాంలో ఎంత భూమి నిషేధిత జాబితాలో చేరిందో తేలుస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పుడు నిషేధిత జాబితాలో ఎంత భూమి ఉంది? ఆ భూములను ఎవరు, ఎప్పుడు, ఏ కారణాలతో చేర్చారు? తర్వాత ఎందుకు తొలగించారు? అనే ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా అదే స్థాయిలో పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు.కొత్తగా ఒక్క సెంటు భూమి కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ధరణి పోర్టల్‌లో ఉన్న జాబితానే కోర్టుకు సమర్పించామని, వివాదాలు లేని ప్రైవేట్ ఆస్తులు లేదా ప్లాట్లను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే 276 గ్రామాల్లో సర్వే పూర్తైందని, ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కేవలం రెండు శాతం మాత్రమే అభ్యంతరాలు వచ్చాయని వివరించారు. రాష్ట్రంలో సుమారు 85 వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని, వాటి విషయంలో సమగ్ర విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని కోణాల్లో ప్రభుత్వం చర్చిస్తోందని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, ఎవరికీ అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వ్యవహరించే ప్రశ్నే లేదని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారమే ప్రతి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. క్యూర్ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్‌ను చూసి బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. కొల్లూరులో గత ప్రభుత్వం నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లలో వర్షం వస్తే నీళ్లు కారుతున్నాయని మీడియా దృష్టికి వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అది గత ప్రభుత్వ నాణ్యతకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆ ఇళ్లను కూడా మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినా, లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే ్గనైల్ బిల్లులు చెల్లిస్తుందని మంత్రి ప్రకటించారు. భూముల మార్కెట్ విలువల సవరణ తర్వాత ప్రభుత్వం అంచనా వేసిన దానికంటే 10 నుంచి 20 శాతం వరకు అధిక ఆదాయం వచ్చిందని మంత్రి తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్స్ శాఖ ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు వార్షిక ఆదాయం సుమారు రూ.13 వేల కోట్లు ఉండగా, గత ఏడాది అది రూ.15 వేల కోట్లకు చేరిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.18 వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని వెల్లడించారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని మంత్రి పొంగులేటి తెలిపారు.

సోషల్ మీడియాతో పాత్ర మరువలేనిది

(మొదటి పేజీ తరువాయి)

చూడటం లేదు. నేటి యువత న్యూస్‌ను రీల్స్ రూపంలో చూస్తోందని కేటీఆర్ అన్నారు.తెలంగాణలోనే ఎన్నో సందర్భాల్లో వార్తను వార్తలా రాయలేని పరిస్థితి లేదా..? ఒక అమ్మాయి మీద లైంగిక దాడి జరిగింది.. కేంద్ర మంత్రి కుమారుడు ఈ దుర్మార్గమైన పని చేశాడని ఆ అమ్మాయి తల్లీదండ్రులు వచ్చి ఫిర్యాదు చేస్తే వారం రోజులు ఏ మీడియా రిపోర్ట్ చేసింది..? సోషల్ మీడియానే లేకపోతే ఆ అమ్మాయికి న్యాయం జరిగే పరిస్థితి ఉందా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. నవతెలంగాణ దినపత్రిక 11వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సెమినార్‌లో 'రాజ్యాంగం ? ప్రజాస్వామ్యం ? పత్రికా స్వేచ్ఛ' అంశంపై కేటీఆర్ ప్రసంగించారు. లగచర్లలో గిరిజనుల మీద అకృత్యాలు జరిగితే ఏ మీడియా రాసింది.. నేను ఈ మాట అంటున్నందుకు దయచేసి ఎవరూ ఏం అనుకోవద్దు.. వాస్తవాలు చెబితే చేదుగానే ఉంటాయి. ఈ రోజున్న పరిస్థితుల్లో డైరెక్టుగా శాసనసభలో, బయట ప్రభుత్వంలో ఉన్న పెద్దలు జర్నలిస్టుల పట్ల అసహనం వ్యక్తం చేస్తే కూడా ఏ మీడియా ప్రశ్నించింది.. ? హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమి విషయంలో విద్యార్థులు కదం తొక్కే దాకా ఏ మీడియా రాసింది..?ఎక్కడుంది పరిశోధనాత్మక జర్నలిజం.. ఉందా..? నేను ఈ మాట అంటే మీలో చాలా మందికి మళ్లీ నాలో అహంకారం కనబడొచ్చు. నేను ఉన్నది ఉన్నట్టుగా అడుగుతున్నా.. ఉన్నదా రాసే పరిస్థితి.. చెప్పే పరిస్థితి ఉన్నదా..? అందరి ముందటే అడుగుతున్నా స్వేచ్ఛగా, నిర్భీతిగా పరిశోధనాత్మక కథనాలు వస్తున్నాయా..? వాస్తవాలు చెబితే నచ్చవన్నారు.

ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో ప్రాజెక్ట్ నుండి సాగునీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేస్తామన్నారు. అయితే, గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో నీటి నిల్వలు కొంత తక్కువగా ఉన్నాయని, ఈ పరిస్థితిని రైతులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో నీరు నింపకపోవడంపై బీఆర్ఎస్ పార్టీ కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి మండిపడ్డారు. సాంకేతిక లోపాలు, డిజైన్ వైఫల్యాల వల్ల దెబ్బతిన్న ఈ మూడు ప్రాజెక్టుల పునరుద్ధరణ విషయంలో తమ ప్రభుత్వం తీసుకుంటున్న శాస్త్రీయ చర్యలను సెంట్రల్ వాటర్ కమిషన్ కూడా ఏకీభవించిందని వివరించారు. ఈ మూడు బ్యారేజీల పునరుద్ధరణకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌ను నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వమని, అది ప్రాణహిత-చేవెళ్ల పథకంలో భాగమని స్పష్టం చేసిన మంత్రి.. దాన్ని కూడా తామే కట్టినట్లు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన డ్యాములు 60 ఏళ్లు పూర్తయినా ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయని, కానీ బీఆర్ఎస్ నిర్మించిన ప్రాజెక్టులు మాత్రం కొద్ది ఏళ్లకే ధ్వంసం అయ్యాయని ఎద్దేవా చేశారు. కేవలం ఉమ్మడి నిజామాబాద్ జిల్లానే కాకుండా దక్షిణ తెలంగాణ సాగునీటి పరిస్థితులను కూడా ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం నాగార్జున సాగర్‌కు కూడా ఎగువ నుండి నీళ్లు వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయని, రైతాంగానికి సాగునీటి కొరత లేకుండా చూసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

భద్రాచలం వల్ల నిలకడగా గోదావరి

భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు 1 భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం నిలకడగా ఉంది. శనివారం ఉదయం 11 గంటల నుంచి 56 అడుగుల వద్ద నిలకడగా ప్రవహిస్తోంది. నీటిమట్టం పెరగడంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నారు. నీటిమట్టం స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మరోవైపు భద్రాచలం చుట్టుపక్కల ప్రాంతాల్లోని రహదారుల పైకి వరద నీరు చేరాయి. దీంతో భద్రాచలం నుంచి దుమ్ముగూడెం, చర్ల, వాజేడు, వెంకటాపురం, వి.ఆర్ పురం, వేలేరుపాడు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదలతో భద్రాద్రి కొత్తగూడెం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. గోదావరి నీటిమట్టం 55.90 అడుగులకు చేరింది. దాదాపు 15,84,657 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రస్తుతం గోదావరి వద్ద మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. మరోవైపు భద్రాచలం గోదావరి వరదలపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్‌లో మాట్లాడారు. రెవెన్యూ, పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రాచలంలోకి వరద నీరు రాకుండా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గోదావరి వరదలపై ఉన్నతాధికారుల తో ఎప్పటికప్పుడు పరిస్థితిని మంత్రి సమీక్షించారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఇకపోతే భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చి, రెండు రోజుల వ్యవధిలోనే సుమారు 50 అడుగులు దాటి ఉధృతంగా ప్రవహిస్తోంది. శుక్రవారం అర్ధరాత్రి 53 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం శనివారం ఉదయానికి 55.1 అడుగులకు పెరిగింది. దీంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న జిల్లా యంత్రాంగం అప్రమత్తమై సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించింది. జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్ వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. భద్రాచలం-వెంకటాపురం మార్గంలో రహదారిపైకి వరద నీరు చేరింది. దీంతో భద్రాద్రి ఏజెన్సీలోని వివిధ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

ఒక్కరోజులో రెండు లక్షలు దాటిన మీసేవ లావాదేవీలు

(మొదటి పేజీ తరువాయి)

మీసేవ వేదికను ప్రభుత్వం నిరంతరం బలోపేతం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఒక్క రోజులో రికార్డు స్థాయిలో ఎలాంటి అవాంతరాలు లేని లావాదేవీల ద్వారా దేశంలోనే నెంబర్ వన్ గవర్నమెంట్ ఆ÷-లనైన్ ఎ÷-లాట్ ఫార్మ్ గా మీసేవ నిలిచిందని మంత్రి అన్నారు. రోజు సరాసరి 70 నుంచి 80 వేల కార్యకలాపాలు మీసేవ ద్వారా నమోదవుతాయి. శుక్రవారం ఒకే రోజులో 2.20 లక్షలకు పైగా లావాదేవీలు నమోదయ్యాయి. వీటిల్లో ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఫ్యామిలీ కార్డు, రవాణాశాఖ, ఆదాయ ధృవీకరణ పత్రాల అప్లికేషన్లు మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. ఘనత తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ సేవల వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందని మంత్రి ప్రకటించారు. పనితీరును మెరుగుపరచడం, సేవల లభ్యతను విస్తరించడం, కొత్త పౌర సేవలను అందుబాటులోకి తీసుకురావడం, సాంకేతిక, మౌలిక వసతులను బలోపేతం చేయడం లాంటి చర్యల ఫలితంగానే ఈ మైలురాయి సాధ్యమైందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల ద్వారా ఎలాంటి అంతరాయం లేకుండా ప్రజలకు సేవలను అందించడంలో విశేష కృషి చేసిన నిర్వాహకులు, సాంకేతిక బృందాలను మంత్రి అభినందించారు. మీసేవ ద్వారా ప్రస్తుతం ఫ్యామిలీ కార్డు, ఆదాయ, కుల, నివాస ధ్రువపత్రాలు, వివిధ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ యుటిలిటీ చెల్లింపులు, అలాగే పలు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీసేవ కేంద్రాల్లో డిజిటల్ వేదికల ద్వారా ప్రజలకు సులభంగా అందుబాటులో ఉన్నాయి. అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలను మీసేవలో చేర్చడం, ఆధునిక సాంకేతికతను వినియోగించడం, సేవల నాణ్యత, వేగం, పారదర్శకతను మరింత మెరుగుపరచడం ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించేందుకు కట్టబడి ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చ

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు ఓ నివేదికను సమర్పించే దిశగా ఈ కమిటీ కార్యాచరణ రూపొందించనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కమిటీ సభ్యులు దానం నాగేందర్, మధుసూదన్ రెడ్డి, యశస్విని రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, కోవా లక్ష్మి, కూనంనేని సాంబశివరావు, మాణిక్ రావు పాల్గొన్నారు. మరోసారి హేట్ బిల్, స్పీచ్ బిల్లు కాపీలను సభ్యులందరికీ చైర్మన్ పొన్నం ప్రభాకర్ ఇచ్చారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. వారం రోజుల్లో మరోసారి తమ కమిటీ సమావేశం కానుందని తెలిపారు. వచ్చే సమావేశంలో సభ్యులందరీ నుంచి సూచనలను తీసుకుంటామని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో విద్వేషపూరిత ప్రసంగాల నిరోధానికి చట్టం తీసుకువస్తామని స్పష్టం చేశారు. శాసనసభలో విద్వేషపూరిత ప్రసంగాలు చేయకుండా తమ కమిటీ నివేదిక సిద్ధం చేస్తుందని తెలిపారు. ఆయా రాజకీయ పార్టీలతో పాటు సమాజంలో పేరొందిన వారి సలహాలు తీసుకుంటామని అన్నారు. వ్యక్తుల గౌరవం కాపాడే విధంగా తమ కమిటీ నివేదిక ఉంటుందని వివరించారు. భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

హైదరాబాద్ మహా ధర్నాకు భారీగా తరలిన తపస్ శ్రేణులు

ఉద్యమిస్తేనే ప్రభుత్వం స్పందిస్తుంది
మండల అధ్యక్ష కార్యదర్శులు
నరసింహ, రాకేష్



7 టీవీ న్యూస్,, నారాయణపేట జిల్లా ఆగస్టు 01...మక్తల్

గత అనేక సంవత్సరాలుగా పెండింగులో ఉన్న ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు హైదరాబాదులో మహాధర్నా కార్యక్రమానికి శనివారం మక్తల్ నుండి ఉపాధ్యాయ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శులు రవీందర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి నరసింహ, రాకేష్ గౌరవ అధ్యక్షులు నర్సిరెడ్డి లు మాట్లాడుతూ ప్రభుత్వానికి అనేకసార్లు పెండింగ్ సమస్యలను విన్నవించిన ప్పటికీ పరిష్కారం చేయనందుకే ఉద్యమ బాట పట్టవలసినదని తెలిపారు.ధర్నా కు పోయిన వారిలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగార్జున, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట్ రాములు, ప్రహ్లాద్ మాగనూర్ అధ్యక్ష కార్యదర్శులు బాబు రెడ్డి, సురేష్,క్రిష్ణ అధ్యక్ష కార్యదర్శులు రమేష్, మోహన్ మక్తల్ మండల తపస్ బాధ్యులు అంజనే యులు, వెంకటయ్య, రామాంజనేయులు, రాముగౌడ్, రాజంజనేయులు, అనిల్ రెడ్డి, జగదీశ్, రవీందర్ రెడ్డి, ప్రవర్ధన్ రెడ్డి,సురేష్,రాములు, నరేందర్, అశోక్ గౌడ్, శివరాజ్,కుబేర నర్సింహా, వెంకటేష్, సోనాథ్, రవి,రాకేష్, నవీన్, మల్లేష్, నర్సిములు మహిళా ఉపాధ్యాయులు వీణ, జ్ఞానేశ్వరి, స్వరూప, విజయశ్రీ, భారతి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం,ఆగష్టు 1

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్‌లో స్పెక్ట్రా స్కూల్ సమీపంలో రూ. 60 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన రహదారులు,డ్రైనేజీలు, తాగునీటి వంటి అన్ని మౌలిక సదుపాయాలను అందిస్తామని తెలిపారు.అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదని,ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్,4వ డివిజన్ కార్పొరేటర్ కంకణాల మౌనిక రాజు, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు,కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కష్టతరంగా మారిన రేషన్ కార్డు కేవైసీ విధానం

గురుకుల, సంక్షేమ హాస్టల్ల దగ్గరనే విద్యార్థుల ఈ కేవైసీ ని పూర్తి చేయాలి.
--- జె.వెంకటపతి రాజు
పుడమి ఫౌండేషన్ చైర్మన్



7 టీవీ న్యూస్, ఫోకస్,, 1/8/2026/ నారాయణపేట జిల్లారేషన్ కార్డుల కేవైసీ సంబంధించిన వివరాలు ఈనెల చివరి వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిన విషయం అందరికీ తెలిసిందే. కానీ ఈ కేవైసీ పూర్తి చేయడం కోసం ఇతర ప్రాంతాలలో వివిధ గురుకుల పాఠశాలలో మరియు సంక్షేమ హాస్టల్లో చదువుకుంటున్న అనేక మంది విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గురుకులాల నుండి ఒకేసారి పిల్లలను పంపించడం కుదరదని పాఠశాల ప్రిన్సిపల్ చెప్తున్నారు. కావున పిల్లల చదువులకు అంతరాయం కలగకుండా ఒకే దగ్గర ఉంటున్న వందలాది మంది పిల్లల దగ్గరికి అక్కడ అందుబాటు లో ఉన్న రేషన్ డీలర్లను ఈ కేవైసీ పూర్తి చేయడం కోసం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.ప్రభుత్వం వీటిపై వెంటనే స్పందించి తగు నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఇట్టి కార్యక్రమంలో పుడమి ఫౌండేషన్ ఉపాధ్యక్షులు రవికుమార్. శ్రీనివాస్. కోరిపవన్. దేవకినందన్. అరవింద్. సాయివిశాల్. నాని. తదితరులు పాల్గొన్నారు.

షీ టీమ్ అవగాహన సదస్సు



రామగుండం,ఆగస్టు 1

రామగుండం సిపి ఆదేశాల మేరకు పెద్దపెల్లి షీ టీమ్ గోదావరిఖని,అడ్డగుంటపల్లి లోని కాకతీయ జూనియర్ కాలేజీ విద్యార్థులకు షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ఐ లావణ్య మాట్లాడుతూ విద్యార్థుల ఎలా ఉండాలి,పోక్సో యాక్ట్ గురించి, సోషల్ మీడియా ప్రభావం పిల్లలపై ఎలా ఉంది, విద్యార్థుల ప్రవర్తన నియామవళి గురించి తెలిపారు.మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ గురించి తెలిపారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్,ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిఘా ఉంటుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు,విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్ కు డయల్ చేయాలని,అలాగే ఆన్లైన్ మోసాలకు గురైతే 1930 కి ఫోన్ చేయాలనీ,మహిళలకు ప్రయాణ సమయంలో ట్రావెలింగ్ సేఫ్టీ అప్ ;- సేఫ్ యాప్ వాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపేందర్,ఉపాధ్యాయులు మరియు షీ టీమ్ సభ్యులు,సురేష్,మౌనిక, స్నేహలత పాల్గొన్నారు.

కరువు కాటుతో విలవిలలాడుతున్న రైతన్న

కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించాలి..
ప్రతి రైతు కుటుంబానికి రూ.20 వేలు ఇవ్వాలి
పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే భరించాలి --
బ్యాంకు రుణాలు మాఫీ చేయాలి:
సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

తుగ్గలి, ఆగస్టు 1 (7టీవీ ఫోకస్ న్యూస్):-ఆకాశం వైపు ఆశగా చూస్తూ విత్తనాలు చల్లిన రైతన్నకు ఈ ఏడాది ప్రకృతి తీవ్ర నిరాశనే మిగిల్చింది. కర్నూలు జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో వేలాది ఎకరాల్లో సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయి. అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులు ఇప్పుడు పంటలు కళ్లముందే ఎండిపోతుండటంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. కుటుంబ పోషణ ఎలా చేయాలన్న ఆందోళనలో అనేక మంది రైతులు రోజులు గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం తుగ్గలి మండలంలోని పలు గ్రామాల్లో ఎండిపోయిన పంటలను సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పంటలు పూర్తిగా దెబ్బతినడంతో రైతు కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గిడ్డయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులు చెల్లించిన పంటల బీమా ప్రీమియంను ప్రభుత్వమే భరించి, ఇప్పటికే రైతులు చెల్లించిన ప్రీమియం మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో తిరిగి జమ చేయాలని కోరారు.అలాగే కరువు కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి రైతు కుటుంబానికి ఆరు నెలల పాటు నెలకు రూ.20,000 చొప్పున ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న వ్యవసాయ రుణాలను పూర్తిగా మాఫీ చేయడంతో పాటు, పంట నష్టానికి ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 3న అన్ని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట రైతులతో కలిసి సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. రాజకీయాలకు అతీతంగా రైతు సోదరులంతా ఈ ఉద్యమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్ర, సీపీఐ జిల్లా నాయకుడు రాజా సాహెబ్, జిల్లా సమితి సభ్యుడు రోల్లపాడు వెంకటేశు, నాయకులు హనుమేశు, రాజు, బంగారు రాముడు, పలువురు రైతులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా

- **డాక్టర్ మానికేశ్వర్ రెడ్డి**
- **పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు ఇవ్వండి.**
- **రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు బంక కళావతి**

రామగుండం,ఆగస్టు 1

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం ఆగస్టు 1 నుండి 7వరకు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా శనివారం రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాల విశిష్టతపై శనివారం మహిళలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తల్లి బిడ్డకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు బంక కళావతి, సెక్రెటరీ కంజాపురం జయప్రద, ట్రెజరర్ వడ్లకొండ ఉమారాణి అధ్యక్షతన లక్ష్మీపూర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ మానికేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిపాలు – బిడ్డకు మొదటి టీకా వంటిదని,పుట్టిన గంటలోపు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు.తల్లి, బిడ్డ ఆరోగ్యానికి మురుపాలు పునాది లాంటివని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ తానిపర్తి విజయలక్ష్మి,సీనియర్ లయన్ సభ్యులు మేడిశెట్టి గంగాధర్,గోవర్ధన్ రెడ్డి,ఆరోగ్య కేంద్రం ఇంచార్జ్ పారిజాతం పాల్గొన్నారు.

పేదల సామాజిక భద్రతకు ఎన్టీఆర్ భరోసా

- **అర్హుల ఇంటికే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు**
- **జిల్లాలో 2,24,793 మంది లబ్ధిదారులకు రూ. 98.12 కోట్లు**
- **పెన్షన్ల పంపిణీలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు**







ఎన్‌టీఆర్ జిల్లా/విజయవాడతేదీ: ఆగస్టు 01, 2026

స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు అనుగుణంగా పేదలకు సామాజిక భద్రత కల్పించేందుకు ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల ఫలాలను అర్హుల ఇంటివద్దకే అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు అన్నారు.శనివారం ఆటోనగర్ సమీపంలోని జేడీ నగర్‌లో జరిగిన ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు పాల్గొన్నారు. లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంక్షేమ పథకం అమల్లో అత్యంత పారదర్శకత, జవాబుదారీతనానికి ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో 2,24,793 మంది లబ్ధిదారులకు రూ. 98.12 కోట్లు మేర పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. వయోవృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, ఎయిడ్స్ బాధితులు, ఒడిశా బాధితులు, ట్రాన్స్‌జెండర్లు, ఎక్స్ గ్రేషియా, దివ్యాంగులు, డయాలసిస్ పేషెంట్లు, ఒంటరి మహిళలు, ఫిషర్‌మెన్, ఎక్స్ సర్వీస్‌మెన్, కల్లుగీత కార్మికులు, ఎక్స్ గ్రేషియా, ఒంటరి మహిళలు, ఫిషర్‌మెన్, ఎక్స్ సర్వీస్‌మెన్, కల్లుగీత కార్మికులు

బోనాల ఎఫెక్ట్ హైదరాబాద్‌లో 3 రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు



హైదరాబాద్ : సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాల జాతర సందర్భంగా నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఆగస్టు 2 నుంచి 4 వరకు ఆలయం చుట్టూ సుమారు 2 కిలోమీటర్ల వరకు వాహనాల రాకపోకలపై ఆంక్షలు ఉంటాయని పోలీసులు వెల్లడించారు. ఆగస్టు 1 అర్ధరాత్రి 12 గంటల నుంచి 4న తెల్లవారుజామున ఉదయం 3 గంటలకు జాతర పూర్తయ్యే వరకు కొన్ని మార్గాల్లో సాధారణ వాహనాల రాకపోకలను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.ప్రధాన మళ్లింపులు ఇవే :పాట్నీ క్రాస్ రోడ్స్ : ఎస్‌బీఐ, ప్యారడైజ్ నుంచి ట్యాంక్ బండ్ వైపు వెళ్లే వాహనాలను మినిస్టర్ రోడ్, క్లాక్ టవర్, సంగీత్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, చిలకలగూడ, ముషీరాబాద్, కవాడిగూడ మీదుగా మళ్లిస్తారు. ప్యారడైజ్ నుంచి బైబిల్ హౌస్ వైపు వెళ్లే వాహనాలను ఎస్?బీఐ లేదా క్లాక్ టవర్ మీదుగా మళ్లిస్తారు.ఘస్‌మండి : బైబిల్ హౌస్ నుంచి రైల్వే స్టేషన్, తిరుమలగిరి వైపు వెళ్లే వాహనాలను సజ్జన్‌లాల్ స్ట్రీట్, రైల్వే స్టేషన్ మీదుగా లేదా హిల్ స్ట్రీట్, రాణిగంజ్ మీదుగా మళ్లిస్తారు.బైబిల్ హౌస్ : జబ్బార్ కాంప్లెక్స్, బన్సీలాల్‌పేట్ నుంచి వచ్చే వాహనాలను కర్బలా, రాణిగంజ్ వైపు మళ్లిస్తారు.కర్బలా : చిల్డ్రన్స్ పార్క్, బైబిల్ హౌస్ దిశల నుంచి వచ్చే వాహనాలను రాణిగంజ్ క్రాస్ రోడ్స్ వైపు మళ్లిస్తారు.రాణిగంజ్ : కర్బలా మైదాన్ నుంచి రైల్వే స్టేషన్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు, సాధారణ వాహనాలను మినిస్టర్ రోడ్, రసూల్‌పురా, పీఎన్‌టీ ఫ్లై ఓవర్, సీటీవో, ఎస్?బీఐ, వైఎంసీఏ, సెయింట్ జాన్స్ రోటరీ, సంగీత్, గోపాలపురం మీదుగా మళ్లిస్తారు. రైల్వే స్టేషన్ నుంచి ట్యాంక్ బండ్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులను చిలకలగూడ, గాంధీ హాస్పిటల్, ముషీరాబాద్, కవాడిగూడ, మారియట్ హోటల్ మీదుగా మళ్లిస్తారు.ప్యారడైజ్ : సీటీవో నుంచి ఎంజీ రోడ్ వైపు వెళ్లే వాహనాలను సింధీ కాలనీ, మినిస్టర్ రోడ్, రాణిగంజ్, కర్బలా మైదాన్ మీదుగా మళ్లిస్తారు. పాట్నీ నుంచి వచ్చే వాహనాలను సీటీవో జంక్షన్ వైపు మళ్లిస్తారు.పార్కింగ్ ప్రాంతాలు : హరిహర కళాభవన్, యశోద హాస్పిటల్, మహబూబ్ కాలేజీ, సీఎంఆర్ షాపింగ్ మాల్, పాత జైలు ఖానా ఖాళీ స్థలం, ఇస్లామియా హై స్కూల్, ప్రభుత్వ అడవయ్య మెమోరియల్ హై స్కూల్, నల్లగుట్ట జీహెచ్ఎంసీ గ్రౌండ్, మహాత్మా గాంధీ విగ్రహం ఎంజీ రోడ్, పార్సీ టెంపుల్, వెస్లీ కాలేజీ లేదా జీహెచ్?ఎంసీ, జింఖానా గ్రౌండ్, స్వప్నలోక్ కాంప్లెక్స్, తాజ్ త్రీ స్టార్ లైన్.ప్రజలకు ఏదైనా ఇబ్బందులు ఎదురైతే అత్యవసర సహాయం కోసం ట్రాఫిక్ హెల్ప్‌లైన్ 9010203626 నంబర్?కు ఫోన్? చేయాలని అధికారులు సూచించారు.ఉజ్జయిని మహాకాళి బోనాలు ఇలా : తెలంగాణలో ఆషాఢంలో జరిగే అతి పెద్ద పండుగ బోనాలు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా బోనాల జాతర నిలుస్తోంది. ఆషాఢ మాసంలో కొత్తగా వివాహమైన అమ్మాయి పుట్టింటికి వెళ్లడం మన ఆచారం. ఇదే నేపథ్యంలో నిత్య పెళ్లి కుమార్తె అయిన అమ్మవారు ప్రతి ఆషాఢ మాసంలో తన పుట్టింటికి వస్తారని భక్తుల నమ్మకం. దీనిని దృష్టిలో ఉంచుకొని భక్తులు పండుగ రోజుల్లో అమ్మవారిని దర్శించుకొని కన్న కుమార్తె తమ ఇంటికి వస్తుందనే భావంతో భక్తి శ్రద్ధలతో బోనాల పేరిట నైవేద్యాన్ని సమర్పిస్తారు. సికింద్రాబాద్?లోని ఈ ఆలయం సుమారు 200 సంవత్సరాల క్రితం నాటిదని స్థానికుల విశ్వాసం. ఈ ఆలయంలో శక్తికి అధిదేవత అయిన మహాకాళి అమ్మవారు కొలువై ఉంటారు.

రేషన్ కార్డుదారులకు గుడ్‌న్యూస్.. మూడు నెలల బియ్యం ఒకేసారి!



మెదక్, ఆగస్టు 1 :
రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్–2026 నెలలకు సంబంధించిన మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తున్నట్లు మెదక్ జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద తెలిపారు. జిల్లాలోని అన్ని రేషన్ షాపుల్లో ఈ పంపిణీ కొనసాగుతున్నందున అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.అయితే మూడు నెలల బియ్యం పొందాలంటే రేషన్ కార్డులో నమోదైన ప్రతి కుటుంబ సభ్యుడి ఈ-కేవైసీ (వ-ఖ్జ) పూర్తి చేసి ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. ఇంకా ఈ-కేవైసీ చేయించుకోని వారు వెంటనే సమీపంలోని రేషన్ దుకాణాన్ని సంప్రదించాలని కోరారు. చిన్నారుల ఈ-కేవైసీని ఐరిస్ పరికరం ద్వారా నమోదు చేసే సౌకర్యం కూడా అందుబాటులో ఉందని తెలిపారు.ఈ-కేవైసీ పూర్తి చేయడం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి ఎలాంటి ఆటంకం లేకుండా అందుతు ందని అధికారులు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులను ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్లకు ఆదేశాలు జారీ చేశారు.గ్రామాల్లో మైక్ అనౌన్స్‌మెంట్‌ల ద్వారా మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ, ఈ-కేవైసీపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. రేషన్ బియ్యం పంపిణీతో పాటు ఈ-కేవైసీ ప్రక్రియను సమాంతరంగా కొనసాగించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద ఆదేశించారు.

ఆపరేషన్ ముస్కాన్ -XII విజయవంతం.. 664 మంది చిన్నారుల సేఫ్



హైదరాబాద్, ఆగస్టు 1: సైబరాబాద్ పోలీసులు నిర్వహించిన 'ఆపరేషన్ ముస్కాన్--ఴ××' విజయవంతంగా ముగిసింది. జులై 1 నుంచి 31 వరకు నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన పోలీసులు.. మొత్తం 664 మంది చిన్నారులను రక్షించారు. వీరిలో 644 మంది బాలురు, 20 మంది బాలికలు ఉన్నారు. ఆపరేషన్ ముస్కాన్లో భాగంగా తెలంగాణకు చెందిన 162 మంది చిన్నారులను రెస్క్యూ చేయగా.. ఇతర రాష్ట్రాలకు చెందిన 502 మంది చిన్నారులను గుర్తించారు.ఆపరేషన్‌లో భాగంగా సైబరాబాద్ పోలీసులు ఏడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పరిశ్రమలు, కంపెనీలు, దుకాణాలు, హోటళ్లు, నిర్మాణ ప్రదేశాలు తదితర ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. తనిఖీల్లో బాల కార్మికులు, భిక్షాటన చేస్తున్న పిల్లలను, ర్యాగ్ పికింగ్‌తో, ఇతర ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న చిన్నారులను గుర్తించి రక్షించారు. రక్షించిన చిన్నారుల వివరాలను దర్పణ్ యాప్‌లో పోలీసులు నమోదు చేశారు. తప్పిపోయిన చిన్నారులను గుర్తించి వారి కుటుంబాలకు చేర్చే లక్ష్యంతో పోలీసులు ఆపరేషన్ ముస్కాన్ చేపట్టారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. చిన్నారుల భద్రతే లక్ష్యంగా నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు సైబరాబాద్ పోలీసులు వెల్లడించారు.

నర్మాలకు మళ్లీ జీవం నర్మాలకు మళ్లీ జీవం!



దుబ్బాక(సిద్దిపేట): మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాల తో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎగువ మానేరు (నర్మాల) ప్రాజెక్టుకు మళ్లీ జీవం వస్తోంది. కామారెడ్డి జిల్లా నుంచి పాల్వంచ వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతుండగా, సరిహద్దు జిల్లాల రైతన్నల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మా ల ప్రాజెక్టు వర్షాల కారణంగా మళ్లీ జీవం పోసుకుంటోంది. ఈ పరిణామం జిల్లా దుబ్బాకతో పాటు సరిహద్దు జిల్లాల రైతుల్లో ఆశలు రేకెత్తిస్తోంది. ప్రాజెక్టుకు ప్రధాన జలవనరు అయిన కామారెడ్డి జిల్లాలో పాల్వంచ వాగు ఉధృతంగా ప్రవహిస్తూ వరద నీటిని నర్మాలకు చేర్చుతోంది. మరోవైపు దుబ్బాక నియోజకవర్గానికి జీవనాధారమైన కూడవెల్లి వాగులోనూ ప్రవాహం మొదలైంది.పాల్వంచ ఉధృతి.. పెరుగుతున్న ఇన్‌ఫ్లోఎగువప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో పాల్వంచ వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతోంది. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నాటికి ప్రాజెక్టులోకి 2,590 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. ప్రస్తుతానికి ప్రాజెక్టు నుంచి ఎలాంటి నీటిని విడుదల చేయలేదు. స్పిల్‌వేతో పాటు కుడి, ఎడమ ప్రధాన కాలువలు మూసివేసి ఉన్నాయి.ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల సమయానికి ఎగువ మానేరు ప్రాజెక్టు నీటిమట్టం 1472.67అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1482.50 అడుగులు కాగా, ప్రస్తుతం 0.912 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గతేడాది ప్రాజెక్టులో 1473.80 అడుగుల నీటిమట్టంతో 1.01 టీఎంసీల నీటి నిల్వ నమోదైంది.దుబ్బాక ప్రాంతానికి జీవనాడిగా భావించే కూడవెల్లి వాగు, ఈ ఏడాది మల్లన్నసాగర్ నుంచి నీటి విడుదల సక్రమంగా లేకపోవడంతో ఎండిపోయింది. కురుస్తున్న వర్షాలకు వాగులో స్వల్పంగా ప్రవా హం వరకు నీరు చేరింది. శుక్రవారం సాయంత్రం మళ్లీ వర్షం ప్రారంభం కావడంతో, శనివారానికి వాగు మరింత ఉధృతిని సంతరించుకునే అవకాశముంది. ఈ వాగు పూర్తిగా ప్రవహిస్తే దీనిపై ఉన్న 54 చెక్‌డ్యాంలు నిండి పరివాహక రైతాంగానికి ప్రయోజనం చేకూరుతుంది. పెరుగనున్న భూగర్భ జలాలుఎగువ మానేరు ప్రాజెక్టు నీటిమట్టం పెరిగితే దుబ్బాక మండలంతో పాటు కామారెడ్డి జిల్లా బీబీపేట, దోమకొండ, మాచారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట, ముస్తాబాద్ మండలాల్లో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని రైతులు భావిస్తున్నారు. ముఖ్యంగా దుబ్బాకతో పాటు చెల్లాపూర్, రాజక్కపేట, అప్పనపల్లి గ్రామాల వరకు నర్మాల ప్రాజెక్టు ఊట నీటి ప్రభావంతో బోరుబావుల్లో నీటి మట్టాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తమవుతోంది. ఆకాశం వైపే రైతుల చూపుదుబ్బాక నియోజక వర్గంలో ఆశించిన స్థాయిలో చెరువుల్లోకి నీరు చేరలేదు. చెరువులను పూర్తిస్థాయిలో మల్లన్నసాగర్ ప్రాజెక్టుకు అనుసంధానం చేయకపోవడంతోనే ఈ నీటి ఎద్దడి తప్పడం లేదని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న ముసురువానలతో పాటు భారీ వర్షాలు నమోదైతేనే తడిసిన నేల నుంచి వరద నీరు నేరుగా చెరువుల్లోకి చేరే అవకాశం ఉంది. రానున్న రెండు రోజుల వర్షాలపైనే ఎగువ మానేరు నీటిమట్టం, భూగర్భ జలాల పెరుగుదల ఆధారపడి ఉంది.

హైదరాబాద్‌లోని రద్దీ కూడళ్లలో స్కైవాక్‌లు



హైదరాబాద్: ట్రాఫిక్ రద్దీని తగ్గించి, రాకపోకలను సులభతరం చేసేందుకు హెచ్ఎండీఏ ఆధ్వర్యంలోని ఉమ్టా వివిధ రద్దీ ప్రాంతాల్లో స్కైవాక్‌లు, పాదచారుల వంతెనల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. సికింద్రాబాద్, జేఎన్‌టీయూ వద్ద స్కైవాక్‌ల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఉప్పల్ స్కైవాక్ ఇప్పటికే ప్రజలకు ఎంతో ప్రయోజన కరంగా మారింది. మెహిదీపట్నం స్కైవాక్ పనులు కూడా త్వరలో మొదలు కానుండగా, ఇది త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది.ఇటీవల ఉమ్టా ఎల్బీ నగర్, దిల్‌సుఖ్‌నగర్, ఐటీ కారిడార్‌లోని ఐకియా సమీపంలో అదనపు స్కైవాక్‌లను ప్రతిపాదించింది. ఈ మూడు ప్రాంతాలు అత్యంత రద్దీగా ఉంటాయి. ఇక్కడ రోడ్డు దాటడంలో పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనివల్ల ప్రమాదాలు, గాయాలు, ప్రాణనష్టం కూడా సంభవిస్తున్నాయి. ఐటీ కారిడార్‌కు అనుగుణంగా రూపొందించిన ఈ స్కైవాక్‌లలో ఆధునిక ఎస్కలేటర్లు, లిఫ్టులు, కవర్డ్ వాక్‌వేలు ఉంటాయి. దీంతో ప్రజలు వర్షం లేదా తీవ్రమైన ఎండకు గురి కాకుండా తమ ఆఫీసులకు సులభంగా చేరుకోవచ్చు.ఐటీ కారిడార్ : ఐకియా జంక్షన్‌లో ప్రతిరోజూ లక్షల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. మెట్రో స్టేషన్, మైండ్ స్పేస్ ఐటీ పార్కు, ఐకియాను కలుపుతూ స్కైవాక్ నిర్మించే ప్రతిపాదనలు ఉన్నాయి. ఫలితంగా రాయదుర్గం మెట్రోస్టేషన్‌లో దిగే వేలాది మంది ఉద్యోగులు నలువైపులా సులభంగా వెళ్లడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. దిల్‌సుఖ్‌నగర్ : దిల్‌సుఖ్‌నగర్ అనేది అతిపెద్ద వాణిజ్య కేంద్రం. కోచింగ్ సెంటర్లకు హబ్. నిత్యం వేలాది మంది విద్యార్థులు, కొనుగోలు దారులతో రద్దీగా ఉంటుంది. బస్సులు దిగిన విద్యార్థులు, ప్రజలు తరచూ ట్రాఫిక్?లో చిక్కుకుపోయి ఇబ్బందులు పడుతున్నారు. మెట్రో స్టేషన్, బస్ బే, స్థానిక కాలనీలను కలిపే స్కైవాక్ నిర్మిస్తే అందరికీ ఉపశమనం దొరుకుతుంది.ఎల్బీనగర్‌లో పరిస్థితి ఇలా : 'ఎల్బీనగర్.' విజయవాడ-నల్గొండ జాతీయ రహదారులను కలిపే అత్యంత కీలకమైన జంక్షన్?. ఇక్కడ మెట్రో రైలు ఉంది. వందల సంఖ్యలో భారీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు ఎప్పుడూ రోడ్లపై తిరుగుతూనే ఉంటాయి. ఇక్కడ రోడ్డు దాటాలంటే చుక్కలు కనిపిస్తాయి. స్కైవాక్?తో ఎల్బీ నగర్ మెట్రోస్టేషన్, బస్టాండ్, కాలనీలకు వెళ్లే ప్రయాణికులకు వెసులుబాటు లభించనుం ది.స్కైవాక్‌లతో కలిగే ప్రయోజనాలు :వాహనాలు వేగంగా వెళ్లే దగ్గర, జంక్షన్ల దగ్గర రోడ్డు ప్రమాదాలను నివారిస్తుంది.వృద్ధులు, వికలాంగులు, పిల్లలు ఎలాంటి భయం లేకుండా రోడ్డు దాటవచ్చు.ఆధునిక స్కైవాక్?లలో వికలాంగుల కోసం ప్రత్యేక లిఫ్ట్‌లు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేస్తున్నారు.జనాలు రోడ్డు దాటడానికి వాహనాలను ఆపాల్సిన అవసరం ఉండదు. దీంతో ట్రాఫిక్ జామ్ సమస్యలు తగ్గి, వాహనాల వేగం, ఇంధన ఆదా పెరుగుతుంది.మెట్రో స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లను నేరుగా కలుపుతూ స్కైవాక్స్ నిర్మించడం వల్ల ప్రయాణికులు ఒక మోడ్ నుంచి మరో మోడ్‌కు సులభంగా మారవచ్చు.దీంతో ప్రయాణికులు ఎండ, వాన తగలకుండా ఒక చోటు నుంచి మరో చోటుకి వెళ్లవచ్చు.కొన్ని స్కైవాక్స్ నేరుగా షాపింగ్ మాల్స్ లేదా సముదాయాలకు అనుసంధానం చేసి ఉంటాయి. దీనివల్ల వ్యాపారాలు, కస్టమర్ల సంఖ్య పెరుగుతుంది.బిజీగా ఉండే కూడళ్లలో రోడ్డు దాటడానికి ఎక్కువ సమయం వృథా కాదు.వాహనాలు సిగ్నల్స్ దగ్గర ఆగకుండా నిరంతరాయంగా ప్రయాణిస్తాయి.చక్కని డిజైన్లతో నిర్మించే స్కైవాక్స్ హైదరాబాద్?కు ఆధునిక రూపాన్ని ఇస్తాయి.రాత్రి వేళల్లో వీటి దీపాల అలంకరణ పర్యాటకులను ఆకర్షిస్తుంది.

లష్కర్ బోనాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



హైదరాబాద్: లష్కర్ బోనాలకు నగరంలోని పలు ప్రాంతాల నుంచి 175 ప్రత్యేక బస్సులు నడపడానికి చర్యలు చేపట్టామని ఆర్టీసీ గ్రేటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీధర్ తెలిపారు. ఎంజీబీఎస్, కాచిగూడ రైల్వేస్టేషన్, జేబీఎస్, చార్మినార్, బాలాజీనగర్, నాంపల్లి, రిసాల్‌బజార్, వెంకటాపురం, ఓల్డ్ అల్వాల్, మెహిదీపట్నం, కుషాయిగూడ, చర్లపల్లి, హకీంపేట, ఓల్డ్ బోయిన్‌పల్లి, చార్మినార్, మెహిదీపట్నం,సైనిక్‌పురి, సనత్‌నగర్, జూమై ఉస్మానియా, జీడిమెట్ల, జగద్గిరిగుట్ట, కేపీహెచ్‌బీ, బోరబండ, పటాన్‌చెరు ప్రాంతాల నుంచి సికింద్రాబాద్‌కు ప్రత్యేక బస్సులు నడుపుతామని పేర్కొన్నారు. ప్రత్యేక బస్సులు, ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ఆర్టీసీ హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసింది.

భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం.. మూడో ప్రమాద హెచ్చరిక జారీ

భద్రాచలం : భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. రెండు రోజుల వ్యవధిలోనే సుమారు 50 అడుగులు దాటి ఉధృతంగా ప్రవహిస్తోంది. శుక్రవారం అర్ధరాత్రి 53 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం శనివారం ఉదయానికి 55.1 అడుగులకు పెరిగింది. దీంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న జిల్లా యంత్రాంగం అప్రమత్తమై సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించింది. జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్ వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు.భద్రాచలం -- వెంకటాపురం మార్గంలో రహదారిపైకి వరద నీరు చేరింది. దీంతో భద్రాద్రి ఏజెన్సీలోని వివిధ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇక, చర్ల మండలం వీరాపురం ఇసుక ర్యాంపును గోదావరి వరద చుట్టుముట్టింది. అక్కడి గోదావరి పాయలోని ఇసుక ర్యాంపులో లారీ డ్రైవర్లతోపాటు 46 మంది ర్యాంపు సిబ్బంది చుక్కుకుపోయారు. లారీలు కూడా అందులోనే ఉన్నాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు.. రెస్క్యూ బృందాలను రంగంలోకి దింపారు. ఆ బృంద సభ్యులు యంత్రాలు, తెప్పలపై వెళ్లి ర్యాంపు సిబ్బందిని, డ్రైవర్లను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. తెప్పపై వెళ్తున్న చర్ల సీఐ రాజువర్మకు తృటిలో ప్రమాదం తప్పింది.

సోషల్ మీడియానే లేకపోతే ఆ అమ్మాయికి న్యాయం జరిగే పరిస్థితి ఉందా



హైదరాబాద్:తెలంగాణలోనే ఎన్నో సందర్భాల్లో వార్తను వార్తలా రాయలేని పరిస్థితి లేదా..? ఒక అమ్మాయి మీద లైంగిక దాడి జరిగింది.. కేంద్ర మంత్రి కుమారుడు ఈ దుర్మార్గమైన పని చేశాడని ఆ అమ్మాయి తల్లీదండ్రులు వచ్చి ఫిర్యాదు చేస్తే వారం రోజులు ఏ మీడియా రిపోర్ట్ చేసింది..? సోషల్ మీడియానే లేకపోతే ఆ అమ్మాయికి న్యాయం జరిగే పరిస్థితి ఉందా..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు.నవతెలంగాణ దినపత్రిక 11వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సెమినార్‌లో 'రాజ్యాంగం -- ప్రజాస్వామ్యం -- పత్రికా స్వేచ్ఛ' అంశంపై కేటీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. లగచర్లలో గిరిజనుల మీద అకృత్యాలు జరిగితే ఏ మీడియా రాసింది.. నేను ఈ మాట అంటున్నందుకు దయచేసి ఎవరూ ఏం అనుకోవద్దు.. వాస్తవాలు చెబితే చేదుగానే ఉంటాయి. ఈ రోజున్న పరిస్థితుల్లో డైరెక్టుగా శాసనసభలో, బయట ప్రభుత్వంలో ఉన్న పెద్దలు జర్నలిస్టుల పట్ల అసహనం వ్యక్తం చేస్తే కూడా ఏ మీడియా ప్రశ్నించింది.. ? హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమి విషయంలో విద్యార్థులు కదం తొక్కే దాకా ఏ మీడియా రాసింది..?ఎక్కడుంది పరిశోధనాత్మక జర్నలిజం.. ఉందా..? నేను ఈ మాట అంటే మీలో చాలా మందికి మళ్లీ నాలో అహంకారం కనబడొచ్చు. నేను ఉన్నది ఉన్నట్టుగా అడుగుతున్నా.. ఉన్నదా రాసే పరిస్థితి.. చెప్పే పరిస్థితి ఉన్నదా..? అందరి ముందటే అడుగుతున్నా స్వేచ్ఛగా, నిర్భీతిగా పరిశోధనాత్మక కథనాలు వస్తున్నాయా..? చెబితే నచ్చవన్నారు.

సౌత్ కోస్టల్ రైల్వే జీఎం మాథుర్‌ను కలిసిన ఎంపీ శివనాథ్



విజయవాడ, ఆగస్టు 1 : సౌత్ కోస్టల్ రైల్వే జీఎం మాథుర్‌ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ శనివారం) కలిశారు. జీఎం మాథుర్‌ను కలిసి పలు కీలక అంశాలపై చర్చించామని తెలిపారు. కొండపల్లి రైల్వేస్టేషన్‌ను కూడా అమృత్ భారత్ కింద అభివృద్ధి చేయాలని అడిగామని చెప్పారు. విజయవాడ చుట్టుపక్కల రైల్వే సమస్యల గురించి తెలిపామని అన్నారు. విజయవాడకు ట్రాఫిక్ సమస్య తీరేలా 8 ఆర్వోబీల ఏర్పాటు గురించి మాట్లాడామని తెలిపారు. ఎర్రకట్ట వంతెన పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాలకు అతి ముఖ్యమని చెప్పుకొచ్చారు.గుణదల రాజ-8 కూడా చాలా అవసరమని తెలిపామని ఎంపీ శివనాథ్ అన్నారు. విజయవాడ రైల్వేస్టేషన్ అభివృద్ధికి టెండర్లు వేసినా ఎవరూ రాలేదని చెప్పారు. కేంద్ర రైల్వేమంత్రిని ఎంపీలందరం కలిసి విజయవాడను అమృత్ భారత్ కింద అభివృద్ధి చేయాలని కోరుతామని అన్నారు. విజయవాడ – బెంగళూరు వయా గుత్తి రైల్వేలైన్ కావాలని కేంద్రమంత్రిని తాము అడుగుతామని ఎంపీ శివనాథ్ పేర్కొన్నారు.

కళ్లు తెరిచి చూడండి – ఎర్రబస్సులు కాదు ఎయిర్ బస్‌లు తిరిగే ప్రాంతం

భోగాపురం :ప్రపంచం మొత్తం ఉత్తరాంధ్ర వైపు చూస్తోందని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఎర్రబస్సులు కాదు.. ఎయిర్‌బస్‌లు తిరిగే ప్రాంతమని నిరూపించామన్నారు. భోగాపురం విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా జాతికి అంకితం చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్రమంత్రి మాట్లాడారు.ఉత్తరాంధ్ర ప్రాంతంలో భోగాపురం విమానాశ్రయం సింహద్వారంలా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్?నాయుడు అన్నారు. ఎంతో మంది యువతకు ఉద్యోగ అవకాశాలు రానున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఎర్రబస్సులు తిరిగే ప్రాంతమని కొందరు హేళన చేశారని, ఇవాళ కళ్లు తెరిచి చూడండి.. ఎయిర్ బస్? తిరిగే ప్రాంతంగా మారిందని పేర్కొన్నారు. ఎక్కడా జరగని అభివృద్ధి ఉత్తరాంధ్రలో జరుగుతోందన్నారు. ప్రపంచం గర్వించదగ్గ నాయకుడు మోదీ అని కొనియాడారు.”ఏ



ప్రాంతంలో జరగని అభివృద్ధి ఉత్తరాంధ్రలో సాధ్యం కాబోతోంది. ఉత్తరాంధ్రలో ఉండే ప్రతి ఇంటి పండుగ ఇది. మన్యం వీరుడు అల్లూరి పేరు ప్రపంచం మొత్తం మార్మోగుతోంది. అభివృద్ధిని తీసుకొచ్చారు. ఇక ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లడమే. అసాధ్యాన్ని సుసాధ్యం చేయగల సత్తా మన ప్రధాని మోదీది. ప్రధాని అందిస్తున్న సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నా” రామ్మోహన్‌నాయుడు, కేంద్రమంత్రిఉత్తరాంధ్రను సువర్ణాక్షరాలతో లిఖించాల్సిన రోజు ఇది: భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభం నవ్యాంధ్ర ప్రయాణంలో పెద్ద మైలురాయని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివా సవర్మ అన్నారు. ఈ విమానశ్రయం ఉత్తరాంధ్ర ప్రజలకు ఒక వరంలా మారనుందన్నారు. రాష్ట్ర ప్రగతిని ప్రధాని మోదీ తన భుజాలపై ఎత్తుకుని నడిపిస్తున్నారని తెలిపారు. ఉడాన్ పథకంతో సామాన్యుడు కూడా విమాన ప్రయాణం చేయాలనేది ప్రధాని సంకల్పమని స్పష్టం చేశారు.”ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలకు ఈ విమానాశ్రయం ఒక వరం. ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రధాని మోదీ కట్టుబడి ఉన్నారు. ఏపీ అభివృద్ధిని ప్రధాని మోదీ తన భుజాలపై ఎత్తుకున్నారు. ఉత్తరాంధ్ర ఉత్పత్తులను నేరుగా విదేశాలకు ఎగుమతి చేయవచ్చు. మోదీ వచ్చాక విమానాశ్రయాల సంఖ్య 160కి పైగా పెరిగింది. సామాన్యుడు కూడా విమాన ప్రయాణం చేయాలనేది ప్రధాని సంకల్పం. ఉడాన్ పథకంతో దేశ విమానయాన రూపురేఖలు మారాయి. ఎయిర్‌పోర్ట్ ప్రారంభంతో గ్లోబల్ మ్యాప్‌లో చోటు దక్కింది”.

భోగాపురం విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ

భోగాపురం :అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానా శ్రయం ప్రారంభోత్సవం ప్రధా నమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఘనం గా జరిగింది. ప్రధాని వెంట గవర్నర్ జస్టిస్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్, కేంద్రమంత్రి రామ్మో హన్ నాయు డు, గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు, కేంద్ర సహాయ మంత్రులు మురళీధర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, జీఎంఆర్ గ్రూపు ఛైర్మన్ జి.మల్లికార్జునరావు, జీఎం ఆర్ గ్రూపు బిజినెస్ ఛైర్మన్ జీబీఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా టెర్మినల్ భవనం ఆధునిక సదుపాయాలను ప్రధాని పరిశీలించారు. టెర్మినల్ సందర్శనలో భాగంగా చెక్-ఇన్ హాల్, విమానాశ్రయ రూపకల్పన, సాంకేతిక ప్రత్యేకతలను ప్రధాని మోదీకి



జీఎంఆర్ సంస్థ ప్రతినిధులు వివరించారు.13,750 మందితో థింసా నృత్యం : విమానాశ్రయం ప్రారంభోత్సవం సందర్భంగా గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పేలా థింసా నృత్యాన్ని ప్రదర్శించారు. మొత్తం 13,750 మంది ఈ నృత్యం చేసి ప్రధానికి ఘన స్వాగతం పలికారు. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, పోలవరం జిల్లాల నుంచి వచ్చిన గిరిజన మహిళలు, విద్యార్థినులు, మహిళా సంఘాల సభ్యులు థింసా నృత్యంలో పాల్గొన్నారు. దీనికోసం ప్రయాణికుల టెర్మినల్ భవనం నుంచి సభా వేదిక వైపు వెళ్లే మార్గంలో ప్రత్యేకంగా భారీ వేదిక ఏర్పాటు చేశారు.వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు : అనంతరం బహిరంగ సభా వేదికపై నుంచే వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభో త్సవాలు, శంకుస్థాపనలను మోదీ చేశారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానా శ్రయ ప్రారంభ శిలాఫలకం ఆవిష్కరించారు. విశాఖపట్నం తర్లువాడలో ఏఎస్‌ఐపీ టెక్నాలజీస్ సెమీకండక్టర్ ప్యాకేజింగ్ – టెస్టింగ్ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు. కర్నూలు లోని విండ్, సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థను ప్రధాని ప్రారంభిం చారు.అనంతపు రంలో 2500 మెగావాట్లు, కర్నూలులో 1000 మెగావాట్లు సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ పథకాలను ప్రారంభించారు. కర్నూలు-ఎ రెన్యూవబుల్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టు, పెంచలకోన--యరపాడు మధ్యన బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఖమ్మం--దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ నాలుగు లేన్ల ఎక్స్‌ప్రెస్‌వే, ఖమ్మం--దేవరపల్లి ప్యాకేజీ, తాడిపత్రి నాలుగు లేన్ల బైపాస్ రహదారులను ప్రారంభించారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల శిలాఫలకాల ఆవిష్కరణ అనంతరం బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను ఉద్దేశించి ప్రసగించారు.

వైసీపీ మాజీ ఎమ్మెల్యే కోసం పోలీసుల గాలింపు

ఏలూరు: గుంటూరు తూర్పు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకుడు ముస్తఫా కోసం ఏలూరు జిల్లా నూజివీడు పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు ఆయన కుమారుడు బషీర్‌పై నమోదైన పలు క్రిమినల్ కేసుల నేపథ్యంలో ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఈ క్రమంలో వారి ఆచూకీ తెలిస్తే చెప్పాలని కోరుతూ సోషల్ మీడియా వేదికగా ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. పొగాకు లోడుతో వెళుతున్న వాహనాన్ని బలవంతంగా తీసుకెళ్లడం, బాధితులను డబ్బు కోసం అపహరించడం, కులం పేరుతో దూషించడం వంటి ఆరోపణలపై మాజీ ఎమ్మెల్యే ముస్తఫా, ఆయన కుమారుడు బషీర్‌పై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అప్పటి నుంచి ముస్తఫా, బషీర్ పోలీసులకు కనిపించకుండా తిరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. అదే సమయంలో వారి



ఆచూకీ తెలిసిన వారు వెంటనే సమాచారం అందించాలని కోరుతూ నూజివీడు పోలీసులు సోషల్ మీడియాలో ప్రజా ప్రకటన విడుదల చేశారు.ముస్తఫా, బషీర్ వివరాలు తెలిసిన వారు 9154876161, 9154876238 నంబర్లకు సమాచారం అందించి దర్యాప్తునకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు హామీ ఇచ్చారు. కాగా, ఈ వ్యవహారం ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రధాని మోదీ కట్టుబడి ఉన్నారు

విజయనగరం జిల్లా, ఆగస్టు 1 : నవ్యాంధ్ర ప్రయాణంలో భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభం కీలక మైలురాయని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మఅభివర్ణించారు. ఈ విమా ఓనాశ్రాయం ప్రారంభం వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్రను సువర్ణాక్షరాలతో లిఖించాల్సిన రోజు ఇదని పేర్కొన్నారు. ఈ రోజు (శనివారం) భోగ ఓపురం ఎయిర్‌పోర్టును ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీనివాసవర్మ మాట్లాడారు.ఏపీ అభివృద్ధిని ప్రధాని మోదీ తన భుజాలపై ఎత్తుకున్నారని శ్రీనివాసవర్మ ప్రశంసించారు. ఉత్తరాంధ్ర జిల్లా ల అభివృద్ధికి ప్రధాని మోదీ కట్టుబడి ఉన్నారని ఉద్ఘాటించారు. ఉత్తరాంధ్ర ఉత్పత్తులను నేరుగా



విదేశాలకు ఎగుమతి చేయొచ్చని తెలిపారు. మోదీ వచ్చాక విమానాశ్రయాల సంఖ్య 160కి పైగా పెరిగిందని వివరించారు. సామాన్యుడు కూడా విమాన ప్రయాణం చేయాలనేది ప్రధాని సంకల్పమని చెప్పుకొచ్చారు. విమాన ప్రయాణం అంటే గతంలో డబ్బు ఉన్న వాళ్లకే సాధ్యమయ్యేదని అన్నారు. ఉడాన్ పథకంతో దేశ విమానయాన రూపురేఖలు మారాయని భూపతిరాజు శ్రీనివాసవర్మ పేర్కొన్నారు.

ఇంటరాగేషన్ గదిలో రక్తపు మరకలు ఎందుకున్నాయ్?

అమరావతిసాయికృష్ణ కేసులో నిందితుడు సస్పెండైన సీఐ నాగరాజును రెండోరోజు సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. ఏడు గంటల పాటు జరిగిన విచారణలో సీఐ నాగరాజు చాలా ప్రశ్నలకు సమాధానాలు దాటవేసినట్లు తెలుస్తో ంది. కృష్ణలంక పోలీసుస్టేషన్‌లోని ఇంటరా గేషన్ గదిలో రక్తపు మరకలు ఎందుకున్నాయి, అవి ఎవరివి, ఆ గదికి ఎందుకు పెయింటింగ్ వేయించారని సిట్ ప్రశ్నించగా తనకు తెలియదని సమాధానమిచి నట్లు తెలిసింది. ఆధారాలతో ప్రశ్నలు వేస్తే సీఐ మౌనం వహించినట్లు సమాచారం .మీ ఆదేశాల మేరకే పెయింటింగ్ వేయించినట్లు ఓ కానిస్టేబుల్ చెప్పాడని సిట్ అధికారులు తిరిగి అడగ్గా, ఎందుకు అలా చెప్పాడో ఆ కానిస్టేబుల్నే అడగాలని, తనకు సంబంధం లేని



విషయమంటూ దాటవేత ధోరణిని నాగరాజు ప్రదర్శించినట్లు తెలిసింది. టాస్క్‌ఫోర్స్ బృందం మార్కాపురం నుంచి సాయికృష్ణను స్టేషన్‌కు తీసుకొచ్చి కృష్ణలంక స్టేషన్?కు అప్పగించిన విషయమే తన దృష్టికి రాలేదని, సెంట్రీలకు అప్పగించారంటూ తప్పించుకునే ధోరణిలో నాగరాజు సమాధానం ఇచ్చినట్లు తెలిసింది.ఆర్ఎం పీని పిలిచి ఇంజెక్షన్ ఎందుకు చేయించారు: ఆర్ఎంపీని పిలిపించి సాయికృ ష్ణకు ఎందుకు ఇంజెక్షన్ ఇవ్వాల్సి వచ్చిందని సిట్ అధికారులు ప్రశ్నించగా, అదేమీ తనకు తెలియదని, ఆర్?ఎంపీని పిలిచిన కానిస్టేబుల్‌నే అడగాలంటూ నాగరాజు సమాధానాలు ఇచ్చినట్లు తెలిసింది. విచారణకు నాగరాజు సరిగా సహకరించకపో వడంతో ఈ కేసులో ఇప్పటివరకూ సేకరించిన ఆధారాలను చూపిస్తూ ప్రశ్నించగా ఆయన మౌనంగా ఉండిపోయినట్లు సమాచారం.వారం రోజుల పాటు విచారణ: రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న సీఐ నాగరాజును సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సిట్ అధికారులు వారం రోజుల పాటు విచారించ నున్నారు. ఈ క్రమంలో సీఐ నాగరాజును గురువారం ఉదయం విజయవాడ కోర్టులో ప్రవేశపెట్టారు. రాజమహేంద్రవరం న్యాయమూర్తి సెలవులో ఉండటం వల్ల ఇంఛార్జి జడ్జి ముందు ప్రవేశపెట్టారు. సీఐ నాగరాజును ఎన్ని గంటల వరకు విచారణ చేయాలన్న దానిపై న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు విచారణ చేయాలని కోర్టు ఈ సందర్భంగా ఆదేశించింది. సీసీ కెమెరాల పర్యవేక్షణలో నాగరాజుకు భద్రత కల్పించాలని సూచించింది. దీంతో నాగరాజును కస్టడీలోకి తీసుకుని సిట్ కార్యాలయానికి తరలించారు. సాయికృష్ణ అదృశ్యం కేసులో నాగరాజు ఏ1గా ఉన్న విషయం తెలిసిందే.

అర్థమైందా రాజా! – 'ఎర్రబస్సు రాదన్నచోట ఎయిర్‌పోర్ట్ వచ్చింది'

భోగాపురం :'ఎర్రబస్సు రాని ఊరికి విమానాశ్రయం అవసరమా? అని కొందరు అవహేళన చేశారు. ఉత్తరాంధ్రను తక్కువ అంచనా వేసి ఇక్కడి ప్రజలను అవమానించిన వారికి భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానా శ్రయమే ఒక చెంపపెట్టు. ఎర్రబస్సు రాదన్న చోటుకే ఎయిర్‌బస్ వచ్చింది. ఏకంగా మన ప్రధాని 'నమో' వచ్చారు. ఇదీ ఉత్తరాంధ్ర దెబ్బ అర్థమైందా రాజా!' అంటూ మంత్రి లోకేశ్ ప్రతిపక్షాలపై పదునైన వ్యాఖ్యలు చేశారు. భోగాపురంలో జరిగిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ సభలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. స్వాతం త్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు నడయాడిన పౌరుషాల గడ్డ ఉత్తరాంధ్ర అని లోకేశ్ కొనియాడారు.'ఇది కేవలం ఒక



విమానాశ్రయ ప్రారంభోత్సవం కాదని ప్రధాని మోదీ 'వికసిత్ భారత్', సీఎం చంద్రబాబు 'విజన్' కలిసిన సుదినమని చెప్పారు. ఉత్తరాం ధ్ర దశ, దిశ మారే రోజని అభివర్ణించాం ర.“నాకు అల్లూరి పట్టుదల, దేశభక్తి ప్రధాని మోదీలో కనిపిస్తాయి. 'నమో' అంటే ధైర్యం, విశ్వాసం, సురక్షిత భారత్. శత్రువుల గుండెల్లో భయం పుట్టించాలన్నా, పేదల సంక్షేమంతో పాటు భవిష్యత్?కు భరోసా కావాలన్నా దేశ ప్రజలకు ఒకే ఒక్క సమాధానం నరేంద్ర మోదీ. రాష్ట్ర విభజన తర్వాత కట్టుబట్టలతో ప్రయాణం ప్రారంభించిన ఏపీని మోదీ అక్కున చేర్చుకున్నారు. దేశమంతటికీ నమో అంటే గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ. కానీ మన ఏపీలో మాత్రం నాయుడు-మోదీల జోడీ. ఈ ఇద్దరి కలయికే డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్”. -లోకేశ్, మంత్రి'కేంద్ర సహకారం తోనే అతిపెద్ద విమానాశ్రయం రికార్డు సమయంలో పూర్తయింది. పోలవరం, అమరావతికి నిధులు, విశాఖకు రైల్వేజోన్, స్టీల్ ప్లాంట్ రక్షణకు ప్రత్యేక ప్యాకేజీ, కర్నూలులో హైకోర్టు బెంచ్, గూగుల్ డేటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, ఏఎంసీఏ ఫైటర్ జెట్ ప్రాజెక్టులు రాష్ట్రానికి రావడానికి మోదీయే కారణం. ప్రధాని విజన్, ముఖ్యమంత్రి ఎగ్జిక్యూషన్ ఈ రెండింటి ఏకైక లక్ష్యం వికసిత్ ఉత్తరాంధ్ర' అని లోకేశ్ స్పష్టం చేశారు.'గతం లో ఉత్తరాంధ్ర అంటే వెనుకబాటుతనం, వలసలు, చిన్నచూపు గుర్తుకు వచ్చేవి. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. యువత ఉద్యోగాల కోసం విమానాలు ఎక్కి వెళ్లే రోజులు పోయాయి. అవకాశాలే విమానమెక్కి ఉత్తరాంధ్రకు వస్తాయి. రికార్డు సమయంలో ఎయిర్‌పోర్ట్?ను నిర్మించిన జీఎంఆర్ అధినేత గ్రంథి మల్లికార్జున –వు తన జన్మభూమి రుణం తీర్చుకున్నారు.

ఏపీలో పెరగనున్న వర్షాలు



విశాఖపట్నం: నైరుతి రుతుపవనాల సీజన్‌లో తొలి రెండు నెలలు రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం నెలకొన్న పరిస్థితులు ఆగస్టు నెలలో కొంతవరకు మెరుగుపడనున్నాయి. ఈనెలలో ఉత్తర, దక్షిణకోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో సాధారణం, అంతకంటే ఎక్కువ వర్షపాతం నమోదుకానున్నది. ఈ మేరకు శుక్రవారం భారత వాతావరణ శాఖ విడుదలచేసిన బులెటిన్‌లో పేర్కొంది. ఆగస్టు, సెప్టెంబరు నెలలకు కలిపి వర్షపాతం, ఉష్ణోగ్రతల వివరాలు వెల్లడించింది. ఈ బులెటిన్ ప్రకారం ఉత్తర కోస్తాలో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, ఏలూరు, కాకినాడ, కోనసీమ, దక్షిణ కోస్తాలో ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, రాయలసీమలో తిరుపతి, చిత్తూరు, కడప, నంద్యాల, అనంతపురం, కర్నూలు, శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లోని ఎక్కువ ప్రాంతాల్లో సాధారణం లేదా అంతకంటే ఎక్కువగా, మిగిలిన ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదవుతుంది.

Edited,Printed,Published and Owend by Mare Chinababu ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001.
Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana.